రాగం : తాళం : గానం :
రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 116. అదేగా

ప ॥ అదేగా పాటంటే, అదే పూదోటంటే
మల్లె మొగ్గై విచ్చిదంటే, ఏటిగాలైసాగిందంటే
కొండవాగై పొంగిందంటే, గుండె వీణను మీటిందంటే ॥ అదేగా ॥

చ ॥1 పాట పువ్వై విచ్చుకోవాలి, పాట నవ్వై పరవశించాలి
పాట వేసవి వాన చినుకై, పలకరించాలి
పాట వేసవి వాన చినుకై, పరిమళించాలి
పాట అమ్మై మమత చిలకాలి, పాట సఖిలా మధువులొలకాలి
పాట స్నేహపు తేటనీరై, ఊరడించాలి, ఊతమివ్వాలి ॥ అదేగా ॥

చ ॥2 పాట నింగై ఆవరించాలి, పాట తరువై నీడనివ్వాలి
పాట వెన్నెలరేయి తానై హాయిగొలిపాలి
పాట వెన్నెలరేయి తానై రేయి నడపాలి
లోకమంతా పాటకావాలి, చీకటంతా వెన్నెలవ్వాలి
పాటలో ప్రపంచమంతా ఊయలూగాలి
శోకమెరుగని నాకలోకం చేరుకోవాలి సేదతీరాలి ॥ అదేగా ॥